# పొడుపు కథలు

1. గోడ మీద బొమ్మ
   గొలుసుల బొమ్మ
   వచ్చి పోయేవారికి
   వడ్డించే బొమ్మ
   ఏమిటి?

2. చింపిరి చింపిరి గుడ్డలు
   ముత్యాల వంటి బిడ్డలు
   ఎవరు?

3. ముక్కు మీది కెక్కు -
   ముందరి చెవుల నొక్కు
   టక్కునిక్కుల పొక్కు -
   జారిందంటే పుటుక్కు
   ఏమిటి?

4. చలనశక్తి గలదు, జంతువును కాదు
   చేతులు త్రిప్పుతాను, పసిపాపను కాను
   కాళ్ళు లేవు కాని విశ్రమించక నడుస్తాను
   నేనెవరిని?

5. మూడు కళ్ళున్నా, ముక్కంటిని గాను
   చెట్టు పైనుంటా, పక్షిని కాను
   నీళ్ళతోనుంటా, మేఘాన్నికాదు
   నేనెవరిని?

6. ఆకాశంలో ఎగురుతాను, పక్షిని గాను
   తోక వున్నది, ఆవును గాను
   తాడుతో కట్టబడివున్నాను, కాని గొర్రెను గాను
   నేనెవరిని?

7. ఆకు లేదు పోక లేదు, నోరెర్రన
   వాన లేదు వరద లేదు, వరిపచ్చన
   ఏమిటి?

8. సముద్రంలో పుట్టింది, సముద్రంలో పెరిగింది
   మావూరికొచ్చింది, గొంతెత్తి అరిచింది
   ఏమిటి?

9. పండుగాని పండు, వెండి రంగు పండు
   విత్తనములేని వింత పండు
   పండు పట్టి పిసుక ... పరమ సన్యాసిరా!
   ఏమిటి?

వీటి సమాధానములు మార్చి నెల 15వ తేదీలోగా పంపించండి. విజేతల పేర్లు ఉగాది సంచికలో ప్రచురిస్తాము.